# నేతన్నలకు అండగా.. చేనేత దీక్ష

చేనేత కార్మికుడు కేవలం వ్యక్తి కాదు, వ్యవస్థలో ఒక భాగమైన నేతన్నలు ప్రస్తుతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యలతో సతమతమవుతున్నారు. వారికి అండగా మేమున్నామన్న ఆత్మస్థైర్యాన్ని ఇవ్వడం కోసమే చేనేత దీక్ష చేపట్టారు. చేనేత వస్త్రాలు ధరించి, చేనేత కార్మికుల ఇబ్బందులను ఫోన్, సామాజిక మాధ్యమాల ద్వారా  ఇతర కులస్థులకు, కులసంఘాలకు తెలిపి వారి మద్దతు కూడగట్టడమే దీక్ష ముఖ్యోద్దేశం. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పలువురు దీక్షలో పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న పద్మశాలీయులు
















మరమగ్గాల సంఖ్య పెరగడం, నూలు ఎగుమతి జరగడం, పన్నులు పెంచడం తదితర కారణాల వల్ల చేనేత రంగం చతికిల పడింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎంతోమంది నేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. కొంతమంది మగ్గాలను వదిలి సెక్యూరిటీ గార్డులుగా,  సేల్స్‌మెన్‌లుగా బతుకు బండి నెట్టుకొస్తున్నారు. ఆర్థిక మాంద్యం, కరోనా  లాక్‌డౌన్ వల్ల నేతన్నల పరిస్థితి మరింత దుర్భరంగా మారింది. నేసిన వస్త్రాలు కో ఆపరేటివ్ స్టోర్స్‌లో, గోదాములో ఉండిపోవడం, లాక్‌డౌన్ కారణంగా పనులు లేకపోవడంతో చేనేత కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో చేనేతలకు తామంతా అండగా ఉన్నామని తెలిపేందుకు మే 1న దీక్ష నిర్వహించాం. రాష్ట్రంలో సుమారు 20వేల మంది చేనేత కార్మికులు ఉన్నారు. మర మగ్గాల మీద ఆధార పడిన వారు దాదాపు 80 వేల మంది ఉన్నారు. ప్రత్యక్షంగా లక్ష మంది, పరోక్షంగా మరో 2 లక్షలు మంది చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. చేనేతల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు రావాలని కోరుతున్నాం.'

*- ఏలే వెంకటనారాయణ,*
ఆల్ ఇండియా యూత్ ప్రెసిడెంట్,
జాతీయ పద్మశాలి యువజన సంఘం

**Visit www.chenetamitra.com**

